**ANDHRA JYOTHI**
**26 APR 2021**

# లాక్‌డౌన్ ముగింపు



యానాంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

యానాం, ఏప్రిల్ 25: యానాం నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి విధించిన లాక్‌డౌన్ సోమవారం ఉదయం 5 గంటలతో ముగుస్తుంది. లాక్‌డౌన్‌లో కూడా ప్రజలు ఇష్టానుసారంగా వాహనాల్లో తిరిగారు. లాక్‌డౌన్ పరిస్థితులను పరిపాలనాధికారి అమన్‌శర్మ, పోలీసులు పర్యవేక్షించారు. మాస్క్, శానిటైజర్, భౌతికదూరం పాటించి కొవిడ్‌ను అరికట్టాలని అధికారులు సూచించారు. కొవిడ్ నియంత్రణకు యానాం ముఖ ద్వారాల వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. రాత్రి పది నుంచి ఉదయం ఐదు గంటల వరకు కర్ఫ్యూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ఇళ్లకే పరిమితం అవ్వాలని అధికారులు కోరారు.

## యానాంలో 42 కరోనా కేసులు

యానాం, ఏప్రిల్ 25: యానాం నియోజకవర్గంలో ఆదివారం 42 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పాజిటివ్ కేసులు 2,748కు చేరాయి. 370కేసులు యాక్టివ్‌లో ఉన్నాయి. అత్యవసరమైతేతప్ప ఎవ్వరూ ఇంటి నుంచి బయటకు రావొద్దని, కొవిడ్ నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

**ANDHRA PRABHA**
**26 APR 2021**

## 42 పాజిటివ్ కేసుల నిర్ధారణ

**యానాం, ప్రభన్యూస్ :** యానాంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుంది . ఆదివారం 42 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి . గత 24 గంటల్లో పుదుచ్చేరి వ్యాప్తంగా 1,008 మంది కరోనా ఇన్ ఫెక్షన్ కు గురయ్యారని ఆదేవిధంగా పుదుచ్చేరిలో 815 , కారైకల్ లో 101. మాహే 52 కేసులు నిర్ధారణ అయ్యాయని పుదుచ్చేరి వైద్యశాఖ ప్రకటనలో తెలిపింది . నాలుగు రీజియన్ లలో ప్రస్తుతం 7.288 మందిచికిత్స పొందుతుండగా , 45,248 మంది రికవర్ పొంది డిశ్చార్జ్ అయ్యారన్నారు.

## కర్ఫ్యూతో మూతపడ్డ దుకాణాలు

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎల్జీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు అమలు చేస్తున్న వారాంతపు కర్ఫ్యూ తో పలు వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. నిత్యావసర వస్తువులు, అత్యవసర సేవలను కర్ఫ్యూ నుంచి మినహాయించారు.ఈ నేపథ్యంలో కర్ఫ్యూతో జనసంచారం తగ్గింది. అదేవిధంగా సరిహద్దుల వద్ద ఏర్పాటుచేసిన చెక్పస్టుల వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నేటితో వారంతపు కర్ఫ్యూ ముగుస్తుంది.

**ENADU**
**26 APR 2021**

## యానాంలో 42 కరోనా కేసులు

**యానాం:** యానాంలో ఆదివారం 278 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 42 మందికి పాజిటివ్‌గా నిర్ధారించారని ఆరోగ్యశాఖ డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు. మరణాల సంఖ్య 48కి, యాక్టివ్ కేసుల సంఖ్య 370కి చేరిందన్నారు. కరోనా టీకాల ఉపయోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు.

### 2 గంటల వరకే మద్యం విక్రయాలు

కొవిడ్ ఆంక్షల నేపథ్యంలో నెల 26 నుంచి 30 వరకు మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే యానాంలోని మద్యం దుకాణాల్లో విక్రయాలు జరపాలని ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ అమన్‌శర్మ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. వీటిని ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొవిడ్ రోగులకు సహకరించేందుకు ఆసక్తి చూపే దాతలు మాస్కులు, శానిటైజర్లు, మందులు, ఆక్సిజన్ సిలెండర్లు ఇవ్వదలచుకుంటే రిలీఫ్ మెటీరియల్ నోడల్ అధికారి షాబాజ్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

**SAKSHI**
**26 APR 2021**

## 40 పాజిటివ్ కేసుల నిర్ధారణ

యానాం: యానాంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఆదివారం 40 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. గత 24 గంటల్లో పుదుచ్చేరి వ్యాప్తంగా 1,008 మంది కరోనాకు గురయ్యారని ఆ విధంగా పుదుచ్చేరిలో 815, కారైకల్‌లో 101, మాహే 52 కేసులు నమోదయ్యాయని పుదుచ్చేరి వైద్యశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. నాలుగు రీజియన్లలో ప్రస్తుతం 7,288 మంది చికిత్స పొందుతుండగా, 45,243 మంది రికవరీ పొంది డిశ్చార్జి అయ్యారన్నారు.

### మూతపడ్డ వ్యాపార సంస్థలు

యానాం: నియోజకవర్గంలో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎల్జీ ఆదేశాల

**SAKSHI**
**26 APR 2021**

మేరకు వారాంతపు కర్ఫ్యూతో పలు వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. నిత్యావసర వస్తువులు, అత్యవసర సేవలను కర్ఫ్యూ నుంచి మినహాయించారు. ఈ నేపథ్యంలో కర్ఫ్యూతో జన సంచారం తగ్గింది. అదే విధంగా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నేటితో వారాంతపు కర్ఫ్యూ ముగియనుంది.

## టీచర్లకు కోవిడ్ విధులు వద్దు

యానాం: కోవిడ్ రోగుల డేటాను సేకరించే విధులను ఉపాధ్యాయులకు వేయడంతో వారిలో పలువురు కరోనా వైరస్‌కు గురవుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కరోనా వ్యాధిగ్రస్తుల డేటాను సేకరిస్తున్న ఉపాధ్యాయుడు జ్వరం, తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నారని ఈ నేపథ్యంలో ఆయనను పరీక్షించగా కరోనా పాజిటివ్ అని తేలిందని, తక్షణం టీచర్లను కోవిడ్ విధుల నుంచి రిలీవ్ చేయాలని వారు కోరారు.